హైడ్రా పేరుతో ప్రభుత్వం డ్రామా : ఈటల


జొన్నబండ బస్తీ వాసులతో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్‌

అల్వాల్‌: జొన్నబండ వడ్డెర బస్తీవాసులు తమకు ప్రభుత్వం నోటీసుల ద్వారా తమను భయాందోళనకు గురిచేస్తున్నారంటూ ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఇటీవల ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిశారు. శుక్రవారం ఎంపీ ఈటల రాజేందర్‌ జొన్నబండలో పర్యటించి స్థానికులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్‌ ప్రభుత్వ పనితీరు తెలుసుకోవడానికి ఆరేళ్ల సమయం పడితే రేవంత్‌రెడ్డి పాలన తెలుసుకోవడానికి కేవలం 6 నెలల్లోనే తెలిసిపోయిందన్నారు. హైడ్రా పేరుతో రాష్ట్ర ప్రభుత్వం డ్రామా చేస్తుందన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూలగొట్టే అధికారం మీకెవ్వరూ ఇచ్చారంటూ ప్రశ్నించారు. ఎన్నో దశాబ్దాలుగా జొన్నబండ వడ్డెరబస్తీలో నివసిస్తున్న స్థానికులకు నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకించారు. ఈ నోటీసులకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని తాను అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు.

నేడు జాతీయ లోక్‌ అదాలత్‌

కుషాయిగూడ: కుషాయిగూడలోని మేడ్చల్‌–మల్కాజిగిరి జిల్లా కోర్టులో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్‌ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు న్యాయ సేవాధికార సంస్థ మేడ్చల్‌ జిల్లా చైర్మన్, జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి బాలభాస్కర్‌ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సత్వర న్యాయం కోసం లోక్‌ అదాలత్‌లు దోహదపడతాయని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం కోర్టు ఆవరణలో 10.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ లోక్‌ అదాలత్‌లో సివిల్, క్రిమినల్, చెక్‌బౌన్స్, వాహన ప్రమాద కేసులతో పాటుగా బ్యాంకు రికవరీ, భూవివాదాలకు సంబంధించిన కేసులు పరిష్కరింపబడతాయన్నారు. సత్వర న్యాయంకోసం లోక్‌ అదాలత్‌ను ఆశ్రయించి కేసులను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

జర్నలిస్టులకు అండగా ప్రభుత్వం

మల్కాజిగిరి: అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు రావడానికి కృషి చేస్తామని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మల్కాజిగిరి నియోజకవర్గ జర్నలిస్టుల సమావేశం ఆనంద్‌బాగ్‌ చౌరస్తాలోని వేంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించడానికి సిద్ధంగా ఉందని ఆ దిశలో ప్రెస్‌ అకాడమీ చైర్మన్‌ శ్రీనివాస్‌రెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. ఎస్‌.బాలరాజు, భిక్షపతి, భాస్కర్‌రెడ్డి, రాములు, వెంకటేష్, మధుసూదన్‌రెడ్డి, విశాల్‌ యాదవ్, సునీల్‌రెడ్డి, మోహన్‌రావు, రాయుడు, లవకుమార్, శివకుమార్, శ్రీకాంత్, రమణారెడ్డి, రవియాదవ్, నాగరాజు, కుమ్మరి రాజు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవలో విద్యార్థులు


ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


మౌలాలి ఖమాన్‌ వద్ద మానవహారం..

కాప్రా: మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా చేసుకుంటూ చెత్త రహిత దేశమే లక్ష్యంగా కృషి చేయాలని, కాప్రా డివిజన్‌ ఎల్లారెడ్డిగూడలోని అనురాగ్‌ స్కూల్‌ దివ్యాంగ విద్యార్థులు అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా దివ్యాంగ విద్యార్థులు వీధుల్లో చెత్తను తొలగించి శుభ్రం చేశారు. అనంతరం సమాజంలో పరిశుభ్రత విలువలను కాపాడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా స్కూల్‌ డైరెక్టర్‌ డాక్టర్‌ రామ్‌ మాట్లాడుతూ.. వ్యర్థాలను తగ్గించి, రీసైక్లింగ్‌ను ప్రోత్సహించి అందరి శ్రేయస్సు కోసం స్వచ్ఛమైన వాతావరణాన్ని పెంపొందించేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్లపై వ్యర్థాలు వేయొద్దు..

మౌలాలి : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మౌలాలిలో విద్యార్థులతో మానవహారం, జీహెచ్‌ఎంసీ మల్కాజిగిరి సర్కిల్‌ ఆధ్వర్యంలో సుమారు 400 మంది విద్యార్థులతో చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వచ్ఛత, అంటు వ్యాధులు, మలేరియా, డెంగీ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. సర్కిల్‌ ఉప వైద్యాధికారిణి కె.మంజుల, అధికారులు శ్రీనివాస్, నాగరాజు, అంజయ్య, మనీషా, అజయ్‌ తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు శిక్షణతో మంచి భవిష్యత్తు

ఉప్పల్‌: చిన్ననాటి నుంచి క్రీడలను అలవాటు చేసుకోవాలని, సరైన శిక్షణనిచ్చే సంస్థలో చేరి అనుకున్న ఆశయాలను చేరుకోవాలని జోనల్‌ కార్యదర్శి పద్మావతి సూచించారు. క్రీడల్లో విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. శుక్రవారం మేడిపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఉప్పల్‌ జోనల్‌ లెవల్‌ క్రికెట్‌ సెలక్షన్స్‌ పూర్తిచేసినట్లు ఆమె తెలిపారు. బాలురు అండర్‌ – 14, అండర్‌ – 17 లెవల్స్‌లో సెలక్షన్స్‌ పూర్తయ్యాయని వీరు తదుపరి జిల్లాస్థాయిలో ఆడతారని వివరించారు.

ప్రతి విద్యార్థి సేవలో ముందుండాలి


ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిచ్చిమొక్కలను తొలగిస్తున్న విద్యార్థులు

అల్వాల్‌: స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నేరేడ్‌మెట్‌లోని మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలోని పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్‌ సంగీ రమేష్‌ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి దేశ సేవలో ముందుండాలన్నారు. ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జాతీయ సేవా విభాగం అధికారులు డాక్టర్‌ జీఎస్‌.జగన్, డాక్టర్‌ ప్రదీప్, డాక్టర్‌ హరిత, రాజేష్, శైలజ, లలిత, స్వాతి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌ ఉండని ప్రాంతాలు

మల్లాపూర్‌: 33/11 కేవి మల్లాపూర్‌ సబ్‌స్టేషన్‌ పరిధిలోని నర్సింహానగర్‌ ఫీడర్‌లో విద్యుత్‌ ఫీడర్ల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు న్యూ నర్సింహానగర్, మీర్‌పేట్, హనుమాన్‌ దేవాలయం ఏరియాలో విద్యుత్‌ సరఫరా ఉండదని ఏఈ పేర్కొన్నారు.

బోడుప్పల్‌: విద్యుత్‌ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10.30 గంటల నుంచి 11 గంటలకు వివేకానంద ఫీడర్‌ పరిధిలో విద్యుత్‌ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ మైలారం స్వామి ఓ ప్రకటనలో తెలిపారు. వివేకానందనగర్, మణికంఠనగర్, శ్రీలక్ష్మినగర్, లెక్చరర్స్‌ కాలనీ, గ్రీన్‌సిటీ కాలనీ, అనఘాపురి కాలనీ, భీమ్‌రెడ్డినగర్, ఎస్‌బిఎస్‌ కాలనీ, వెంకటసాయి నగర్, శివపురికాలనీ, ఐఐసిటీ కాలనీ, టెలిఫోన్‌ కాలనీ, శ్రీసాయి ఎన్‌క్లేవ్, శుభోదయ కాలనీల్లో విద్యుత్‌ సరఫరా ఉండదన్నారు.

గౌతంనగర్‌: విద్యుత్‌ మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎంకేనగర్, గౌతంనగర్, ఉత్తమ్‌నగర్, ఈకేనగర్, దయానంద్‌నగర్‌ కాలనీల్లో విద్యుత్‌ సరఫరా ఉండదని అధికారులు తెలిపారు.

మల్కాజిగిరి: ఈస్ట్‌ ఆనంద్‌బాగ్‌ సబ్‌స్టేషన్‌ పరిధిలో శనివారం 11 కేవీ కృపానంద్‌ ఫీడర్‌ పరిధిలో మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు వెస్ట్‌ ఆనంద్‌బాగ్, ఏడీఆర్‌ ఆసుపత్రి ఏరియా, కృపానంద్‌ అపార్ట్‌మెంట్స్‌ ప్రాంతాలు, 11 కేవీ సంతోషిమా నగర్‌ ఫీడర్‌ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు సంతోషిమానగర్, డీమార్ట్‌ ఏరియా, వినాయకనగర్‌ కాలనీల్లో, 11 కేవీ ఆర్‌కేనగర్‌ ఫీడర్‌ పరిధిలో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఆర్‌కేనగర్, చాణక్యపురి కాలనీ, వెస్ట్‌ ఆనంద్‌బాగ్‌ ప్రాంతాల్లో విద్యుత్‌ సరఫరా ఉండదని ఏఈ శ్రీనివాసులు ప్రకటించారు.

బోడుప్పల్‌ నగర సమగ్రాభివృద్ధికి కృషి

- రూ 30.55 కోట్లతో 173 పనులకు ఏకగ్రీవంగా తీర్మానం
- కౌన్సిల్‌లో ఆమోదించిన పాలకవర్గ సభ్యులు


కౌన్సిల్‌ సమావేశంలో మేయర్‌ తోటకూర అజయ్‌యాదవ్, కమిషనర్‌

బోడుప్పల్‌: బోడుప్పల్‌ నగర సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మేయర్‌ తోటకూర అజయ్‌యాదవ్‌ అన్నారు. బోడుప్పల్‌ నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం మేయర్‌ అజయ్‌యాదవ్‌ అధ్యక్షతన జరిగిన సాధారణ పాలక వర్గ సమావేశంలో రూ.30.55 కోట్లతో 173 పనులకు ఏకగ్రీవంగా పాలకవర్గం తీర్మానించింది.

మేయర్‌ అజయ్‌యాదవ్‌ మాట్లాడుతూ.. అన్ని డివిజన్‌ల్లో తాగునీటి పైపులైన్ల నిర్మాణ పనులు చేపట్టేందుకు రూ 2.89 కోట్లు, 28వ డివిజన్‌లో సీసీ రోడ్డు నిర్మాణం, అండర్‌ గ్రౌండ్‌ డ్రైనేజీ, హైమాస్ట్‌ లైట్లు, ఇతర పనులకు రూ.10 కోట్లు, 5వ డివిజన్‌లో శ్మశానవాటిక ప్రహరీ నిర్మాణానికి రూ.50లక్షలు, వివిధ డివిజన్‌లో రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు రూ.11.55 కోట్లు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి రూ. 2.80 కోట్లు, అన్ని డివిజన్లలో డ్రైనేజీ నిర్మాణ పనులు, సీసీ రోడ్లు, హైమాస్ట్‌ లైట్లు, ఇతర పనులకు రూ. 2.81 కోట్లు కేటాయిస్తున్నట్లు వెల్లడించారు.

◆ అంబేద్కర్‌ చౌరస్తా నుంచి చిలుకానగర్‌ వరకు, బంగారు మైసమ్మ ఆలయం నుంచి బొల్లిగూడ వరకు, చెంగిచర్ల రోడ్డు, అశోక్‌నగర్‌ నుంచి సరస్వతీనగర్‌ రోడ్డు విస్తరణ, మాస్టర్‌ ప్లాన్‌ మార్పు గురించి చర్చించినట్లు వివరించారు. 12, 13వ డివిజన్‌ కార్పొరేటర్లు బొమ్మక్‌ కళ్యాణ్‌కుమార్, దానగల్ల అనితాయాదగిరి తమ డివిజన్‌లోని పేదలకు ఇంటి నంబర్లు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. కమిషనర్‌ రామలింగం, డిప్యూటీ మేయర్‌ కొత్త స్రవంతికిశోర్‌గౌడ్, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

నిధుల కేటాయింపులో ఏకపక్ష నిర్ణయాలు..

కాంగ్రెస్‌ పార్టీచే ఎన్నుకోబడిన మేయర్‌ తోటకూర అజయ్‌యాదవ్‌ నిధులు కేటాయించడంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని, 19వ డివిజన్‌ కార్పొరేటర్‌ సామల పవన్‌రెడ్డి ఆరోపించారు. బోడుప్పల్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ పార్టీలో ఉన్న 22 మంది కార్పొరేటర్లకు నిధులు కేటాయించి, బీఆర్‌ఎస్, బీజేపీ కార్పొరేటర్లకు కేటాయించలేదన్నారు. గతంలో మాదిరిగా అన్ని డివిజన్‌లకు నిధులు కేటాయించాలని, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.

సీఎం రిలీఫ్‌ఫండ్‌ పేదలకు వరం


ఎల్‌ఓసీ పత్రాన్ని అందజేస్తున్న పరమేశ్వర్‌రెడ్డి

మల్లాపూర్‌: సీఎం సహాయనిధి పేదలకు వరమని ఉప్పల్‌ నియోజకవర్గ కాంగ్రెస్‌ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. ఓల్డ్‌ మల్లాపూర్‌కు చెందిన పీఆర్‌. రమాదేవీ అనారోగ్య సమస్యతో నిమ్స్‌ ఆసుపత్రిలో చికిత్స చేయించాలని కాంగ్రెస్‌ నేతలు నెమలి అనిల్‌తో చెప్పడంతో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్‌ఓసీ ద్వారా రూ.2,50,000లు మంజూరు చేయించి, ఎల్‌ఓసీని వారి కుటుంబసభ్యులకు అందజేశారు. శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి



అవార్డు ప్రదానోత్సవంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి

ఉప్పల్‌: విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉపాధ్యాయులపై ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి అన్నారు. కేవలం మార్కుల కోసమే విద్యార్థులను చదివించొద్దని వారి మానసిక పరిపక్వత చెందేలా విద్యాబోధన ఉండాలన్నారు. ఈ మేరకు ట్రెస్మా ఆధ్వర్యంలో ఉప్పల్‌లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం, ప్రైవేట్‌ సంస్థలు కలిసి విద్యార్థులు ఉన్నతంగా ఎదిగేందుకు కృషిచేయాలని సూచించారు. రాష్ట్ర కార్యనిర్వాహణ అధ్యక్షులు శివరాత్రి యాదగిరి, ట్రెస్మా జిల్లా అధ్యక్షుడు నాగరాజు, మండల అధ్యక్షుడు ధన్‌సాగర్, షేక్‌ మదర్, సతీష్‌ ట్రెస్మా కార్యవర్గం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

షాపింగ్‌ మాల్‌ ప్రారంభం



మేడిపల్లి: మంగళగౌరి షాపింగ్‌మాల్‌ పిల్లర్‌ నెంబర్‌ 81, పీర్జాదిగూడ, బోడుప్పల్‌లో తమ సరికొత్త షోరూమ్‌ను శుక్రవారం సినీతార కృతిశెట్టి షాపింగ్‌మాల్‌ సంస్థ డైరెక్టర్‌ కృష్ణమూర్తితో కలిసి ప్రారంభించారు.



రావి ఆకుపై రాష్ట్రపతి చిత్రం

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌ పర్యటన సందర్భంగా అల్వాల్‌కు చెందిన కళాకారుడు ప్రదీప్‌కుమార్‌ రావి ఆకుపై రాష్ట్రపతి చిత్రాన్ని చేశాడు.

– అల్వాల్‌

విద్యార్థులకు మెటీరియల్స్‌ పంపిణీ


స్పోకెన్‌ ఇంగ్లిష్‌ మెటీరియల్స్‌తో లయన్స్‌ క్లబ్‌ ప్రతినిధులు

కుషాయిగూడ: లయన్స్‌ క్లబ్‌ ఆఫ్‌ కమలానగర్‌ స్ఫూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం చర్లపల్లి జిల్లా పరిషత్‌ పాఠశాలలో విద్యార్థులకు స్పోకెన్‌ ఇంగ్లిష్‌ మెటీరియల్‌ను అందజేశారు. రిటైర్డ్‌ హెచ్‌ఎం లయన్‌ విజయ్‌కుమార్‌ తన అల్లుడి జ్ఞాపకార్థం ఈ మెటీరియల్‌ను సమకూర్చారు. లయన్స్‌ క్లబ్‌ డిస్ట్రిక్‌ గవర్నర్‌ కృష్ణప్రసాద్‌ ముఖ్య అతిథిగా హాజరై మెటిరియల్‌ను విద్యార్థులకు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులను ప్రోత్సహించాలన్నదే లయన్స్‌ క్లబ్‌ సంకల్పమని చెప్పారు. లయన్స్‌ క్లబ్‌ డిస్ట్రిక్‌ కేబినెట్‌ సెక్రటరీ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్, డీజీ ప్రోగామ్‌ చైర్మన్‌ పజ్జూరి పావనీరెడ్డి, పాఠశాల హెచ్‌ఎం ఆదినారాయణ, మల్కా రమాదేవి, వంజరి ప్రవీణ్, భాస్కర్‌రెడ్డి, రాజు, నరేష్, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో పరిసరాల శుభ్రతపై ప్రదర్శన




ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

గౌతంనగర్‌: సౌత్‌ సెంట్రల్‌ రైల్వే హైదరాబాద్‌ డివిజన్‌ ఆధ్వర్యంలో శుక్రవారం మల్కాజిగిరి రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా రైల్వే స్టేషన్, రైల్వే స్థలాల్లో పరిశుభ్రతపై కళాకారులు నాటక ప్రదర్శన చేశారు. కళాకారులు వినోద్‌బాబు, రజినీ, డేవిడ్‌ రాజు, ట్రెస్‌ ట్రావెల్లర్స్‌ అసోసియేషన్‌ ప్రధాన కార్యదర్శి, డీఆర్‌యూసీసీ సభ్యులు నూర్, ప్రెసిడెంట్‌ ఏవీ.స్వామి, విజయప్రసాద్‌రెడ్డి, వాసంశెట్టి శ్రీనివాస్, శంకర్‌ రావు, జ్యోతి హైస్కూల్, సెయింట్‌ ఆన్స్‌ స్కూల్, డీఏవీ పబ్లిక్‌ స్కూల్‌ విద్యార్థులు పాల్గొన్నారు.

బోడుప్పల్‌: స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 16,17వ డివిజన్లలోని నారాయణ పాఠశాల, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. విద్యార్థులచే మానవహారం నిర్వహించి వారిచే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులకు పర్యావరణం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ కమలాకర్, వార్డు సూపర్‌ వైజర్‌ బాలనర్సింహ్మ, స్వచ్ఛ భారత్‌ మిషన్‌ కో– ఆర్డినేటర్లు మల్లేష్, మహేందర్‌ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



కాప్రా: కాప్రా డివిజన్‌ మెహెర్‌బాబా కాలనీలో ఉప్పల్‌ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యటించారు. శుక్రవారం కాలనీలోని పలు వీధుల్లో స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. తక్షణమే మెహెర్‌బాబా కాలనీలో నెలకొన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సూచించారు. కార్పొరేటర్‌ స్వర్ణరాజ్‌ శివమణి, బీఆర్‌ఎస్‌ నేతలు భైరి నవీన్‌గౌడ్, ఇంద్రయ్య, మున్సిపల్‌ అధికారులు పాల్గొన్నారు.

వయోవృద్ధుల వారోత్సవాలు


ఏఎస్‌రావునగర్‌లో వయోవృద్ధుల వారోత్సవాల ర్యాలీ

కాప్రా: అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల సందర్భంగా ఏఎస్‌రావునగర్‌ డివిజన్‌లో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా అడిషనల్‌ కలెక్టర్‌ రాధికా గుప్తా, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వయోవృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని, వారి సంక్షేమం కోసం పాటుపడుతున్నామని చెప్పారు. తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత వారి పిల్లలదేనని, లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సీడీపీఓలు స్వాతి, రేణుక, శారద, వయోవృద్ధుల కమిటీ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, ఏఎస్‌రావునగర్‌ డివిజన్‌ అధ్యక్షుడు కృష్ణమూర్తి, రాంమోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రూ.9 లక్షలతో అభివృద్ధి పనులు


యూజీడీ పనులను ప్రారంభించిన కార్పొరేటర్‌ ప్రేమ్‌కుమార్‌

మల్కాజిగిరి: ఈస్ట్‌ ఆనంద్‌బాగ్‌ డివిజన్‌ తిరుమల్‌నగర్‌లో సుమారు రూ. 9 లక్షలతో చేపట్టే యూజీడీ నిర్మాణ పనులను కార్పొరేటర్‌ ప్రేమ్‌కుమార్‌ ప్రారంభించారు. కార్పొరేటర్‌ మాట్లాడుతూ.. ప్రతి కాలనీలో తాగునీటి పైపులైన్లు పూర్తైన అనంతరం వాటి స్థానంతో కొత్తగా యూజీడీ నిర్మాణం చేపడుతున్నామన్నారు. జలమండలి మేనేజర్‌ నవీన్, నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

దశలవారీగా సమస్యల పరిష్కారం


కార్పొరేటర్‌ శ్రీదేవికి వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు

కుషాయిగూడ: కాలనీ సమస్యలపై న్యూ వాసవీ శివనగర్‌ కాలనీ వాసులు శుక్రవారం చర్లపల్లి కార్పొరేటర్‌ బొంతు శ్రీదేవికి వినతి పత్రం అందజేశారు. కాలనీలో ఇంటర్నల్‌ సీసీరోడ్ల నిర్మాణంతో పాటు ఇతర సమస్యలను కార్పొరేటర్‌ దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్‌ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలకు దశలవారీగా పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు. ఏఈ కీర్తి, కాలనీ అధ్యక్షుడు దుర్గారెడ్డి, నేతలు నాగిళ్ల బాల్‌రెడ్డి, గోపాల్‌యాదవ్, శ్రీకాంత్‌యాదవ్, హీరాలాల్, ముత్యాలు, నజీర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్‌ బాపూజీకి ఘన నివాళి


ఏఎస్‌రావునగర్‌ డివిజన్‌ పద్మశాలి టౌన్‌షిప్‌ వద్ద..

కాప్రా: ఏఎస్‌రావునగర్‌ డివిజన్‌లోని పద్మశాలిటౌన్‌షిప్‌లో బావనరుషి కో– ఆపరేటివ్‌ హౌసింగ్‌ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం కొండా లక్ష్మణ్‌ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆంజనేయులు, సుదేష్, రమేష్, రామకృష్ణ, సుదర్శన్, నాగభూషణం, విశ్వేశ్వర్, యాదగిరి, మల్లేశ్వరి, వసుధ తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్‌: బోడుప్పల్‌ నగర పాలక సంస్థ కార్యాలయంలో స్వాతంత్య్ర సమర యోధులు, తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్‌ బాపూజీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి మేయర్‌ తోటకూర అజయ్‌యాదవ్‌ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కమిషనర్‌ రామలింగం, డిప్యూటీ మేయర్‌ కొత్త స్రవంతి కిశోర్‌గౌడ్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

రామంతాపూర్‌ : మహాత్మ జ్యోతిరావు పూలే సేవా సంఘం అధ్యక్షుడు మహేందర్‌ముదిరాజ్‌ ఆధ్వర్యంలో శుక్రవారం రామంతాపూర్‌లో కొండా లక్ష్మణ్‌ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సేవా సంఘం సభ్యులు ముత్తినేని జగదీష్, అమీర్‌శెట్టి, రవి, పూనం దుర్వే తదితరులు పాల్గొన్నారు.

కుషాయిగూడ: కుషాయిగూడలోని మేడ్చల్‌–మల్కాజిగిరి జిల్లా కోర్టులో శుక్రవారం కొండా లక్ష్మణ్‌ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు, బార్‌ అసోసియేషన్‌ ప్రతినిధులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.


కొండా లక్ష్మణ్‌ బాపూజీకి నివాళులర్పిస్తున్న దృశ్యం



బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మేయర్‌ అజయ్‌యాదవ్‌



కుషాయిగూడ జిల్లా కోర్టు బార్‌ అసోసియేషన్‌లో ..